క్లుప్తంగా

నియోజకవర్గ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు



ఆర్థికసాయం, బియ్యం అందజేస్తున్న ఓజో ఫౌండేషన్ ఇన్‌చార్జ్ వెంకన్న, సభ్యులు

హుజూర్‌నగర్‌రూరల్ : హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆ ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న అన్నారు. బుధవారం మండలంలోని లింగగిరి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రంగాచారి– వినోద దంపతుల కుమార్తె భవానీ వివాహం సందర్భంగా రూ.5 వేల నదగు, 50 కేజీల బియ్యం అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు నెమ్మోజు సాయివిరాట్, అవులపాటి శ్రీను, సురేష్, నాగులమీ రా, వేణు, సైదులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కనుమరుగవుతున్న మానవ సంబంధాలు

హుజూర్‌నగర్ : ప్రతిఒక్కరూ కుటుంబ విలువలను కాపాడుకోవాలని ఎస్‌ఐ వెంకటరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో 'మానవ సంబంధాలు యాంత్రిక వస్తువుల కన్నా గొప్పవి' అనే అంశంపై పాఠశాల విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రతిఒక్కరూ యాంత్రిక వస్తువులకు అలవాటు పడడంతో మానవ సంబంధాలు కనుమరుగు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టి.సరిత మర్రెడ్డి, ఏపీ. కృష్ణారావు, రాజారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జాన్‌పహాడ్ ఉర్సు ఏర్పాట్ల పరిశీలన

పాలకవీడు : జాన్‌పహాడ్ గ్రామంలో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే ఉర్సు ఉత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఎంపీపీ భూక్యా గోపాల్ అధికారులను కోరారు. బుధవారం ఆయన ఉర్సు ఏర్పాట్లను పరిశీలించారు. దర్గా సమీపంలోని లోలెవల్ వంతెన ప్రమాదకరంగా ఉందని, బారికేడ్లు ఏర్పాటు చేయాలని వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్‌కు సూచించారు. మురుగు కాలువల వెంట బ్లీచింగ్ చేయాలని అన్నారు. ఉర్సు ఉత్సవాల్లో శుక్రవారం రోజు ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతి హాజరవుతున్నట్లు తెలిపారు. ఆయన వెంటనాయకులు మాలోతు మోతీలాల్, ఎన్వీ సుబ్బారావు, నీమానాయక్ ఉన్నారు.


దరఖాస్తుల ఆహ్వానం

హుజూర్‌నగర్ : పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రెహానా బేగం కోరారు. బుధవారం పాఠశాలలో పట్టణ, పరిసర గ్రామాల ముస్లిం మైనార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. గురుకుల పాఠశాలలో 5వ తరగతి నుంచి 9వ తరగతితో పాటు ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఈనెల చివరి వరకు అవకాశం ఉందని చెప్పారు. ముస్లిం మైనార్టీ నాయకులు విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో ఉపాధ్యాయులు, వివిధ గ్రామాల ముస్లిం మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పట్టు రైతుల క్షేత్రస్థాయి సందర్శన

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో మూడు రోజుల పాటు పట్టు పురుగుల పెంపకంపై నైపుణ్య శిక్షణ పొందుతున్న 12 జిల్లాలకు చెందిన 42 మంది రైతులు బుధవారం చిట్యాల మండలంలోని వనిపాక గ్రామానికి చెందిన సామ ఉపేందర్ మల్బరీ క్షేత్రాన్ని సందర్శించినట్లు కేవీకే పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త డాక్టర్ మాధురి తెలిపారు. ఈ సందర్భంగా జెల్లా పుండరీకం, మార్కెటింగ్, పట్టుదారం తీయడం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ వినోద్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రైతులకు పట్టు పరిశ్రమపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి గాను ప్రాంతీయ పట్టు పరిశోధన, కేంద్ర పట్టు మండలి, ములుగు, సిద్దిపేట జిల్లా వారి ఆర్థిక సహకారంతో నిర్వహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సెరి కల్చర్ కె.లక్ష్మయ్య, సెరి కల్చర్ ఆఫీసర్ ఎం.నర్సిరెడ్డి, దొంతినేని యాదగిరిరావు, సీహెచ్ మనోహర్ రావు, రావుల సుధాకర్‌రెడ్డి, హనుమంతరెడ్డి, రైతుల బృందం పాల్గొన్నారు.

ప్రశంసాపత్రాలు అందజేత



వైద్యసిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపీడీఓ, సర్పంచ్

మునగాల : మండలంలోని గణపవరంలో ఈనెల 19 నుంచి 25వరకు నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలో విధులు నిర్వర్తించిన మునగాల పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.రవళి, పీహెచ్ఎన్. శారద, సిబ్బంది యామిని, సురేష్, ఆశ వర్కర్లు సైదమ్మ, సరిత, జీపీ సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బందికి బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్వసేవా సహాయ సంస్థ ఆధ్వర్యంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ప్రశంసాపత్రాలు అందజేశారు. సర్పంచ్ కొండపల్లి విజయమ్మ, పొనుగోటి యామిని, మీసాల సందీప్‌లు తమ మరణానంతరం నేత్రాలను దానం చేస్తామని హామీ పత్రాలు రాసి ఇచ్చారు.

ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం



కోదాడలోని కేఆర్ఆర్ కళాశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



మఠంపల్లిలోని తహసీల్దార్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

హుజూర్‌నగర్ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ దామోదర్‌రావు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆర్డీఓ కార్యాలయం వారి ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డీఏఓ కమలాకర్, రెవెన్యూ అధికారులు, హెచ్ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

కోదాడ : 18 సంవత్సరాలు నిండిన వారంతా ఓటు నమోదు చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ అన్నారు. బుధవారం కోదాడలోని కేఆర్ఆర్ జూనియర్ కళాశాల, బాలుర ఉన్నత పాఠశాలల్లో జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. బాలుర పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీఓ మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంఈఓ సలీం షరీఫ్, కమిషనర్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ విజయశ్రీ, సంధ్యారాణి కేఆర్ఆర్ ప్రిన్సిపాల్ రాపోలు శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటుతోనే ప్రజాస్వామ్యంలో మార్పు

కోదాడరూరల్ : ఓటుతోనే ప్రజాస్వామ్యంలో మార్పు వస్తుందని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బుధవారం మండల పరిధిలోని గుడిబండలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. విద్యార్థులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సర్పంచ్ లంకెల అలివేలుమంగమ్మ, ఆ త్కూరి శేషు, పాతిమా, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం తహసీల్దార్ జి.కృష్ణానాయక్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, ఎస్ఐ లోకేష్‌కుమార్, ఆర్ఐలు రాధారెడ్డి, సంజీవరావు, సీనియర్ అసిస్టెంట్ శంకర్, బూత్ లెవల్ అధికారులు అనంతుల శ్రీను, కూరాకుల అనిత, గన్నవరపు సంధ్య, మాణిక్యం, వీఆర్ఏలు విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

చిలుకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని బుధవారం తహసీల్దార్ కార్యాలయం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ ఓటర్, స్వాంతంత్ర్య సమరయోధుడు దొడ్డా నారాయణరావును, నూతన ఓటర్లను సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, సర్పంచ్ కొడారు బాబు, హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి, ఆర్ఐలు మంజుల, సీతయ్య, కార్యదర్శి శోభన్‌బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో..

మఠంపల్లి : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా వారి సందేశాన్ని వినిపించారు. అదేవిధంగా అధికారులు, సిబ్బంది, ప్రజలు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సాయాగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ అనీల్‌బాబు, ఎంపీఎస్ఓ అశోక్‌బాబు, ఆర్ఐ సుజిత్, ఎంపీఓ ఆంజనేయులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

నడిగూడెం : మండల కేంద్రంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బానాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఉప సర్పంచ్ నసీమా, కార్యదర్శి మల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయిస్తున్న రెవెన్యూ అధికారులు



చిలుకూరులో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్, ఎంపీడీఓ, ప్రజాప్రతినిధులు

బహుజనులను రక్షించుకోవడమే లక్ష్యం

నేరేడుచర్ల : సమాజంలో అధికశాతం ఉన్న బహుజనులను రక్షించుకోవడమే బహుజన వలంటరీ ఫోర్స్ లక్ష్యమని ఆ సంఘం రాష్ట్ర కోకన్వీనర్ బాబునాయక్ అన్నారు. బీవీఎఫ్ హుజూర్‌నగర్ నియోజకవర్గ నూతన కమిటీలను బుధవారం నేరేడుచర్లలో నియమించారు. అనంతరం వారికి నియామకపత్రాలను అందజేసి మాట్లాడారు. బీవీఎఫ్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్‌గా ప్రేమ్‌కుమార్, కోకన్వీనర్‌గా ఎస్‌కే జానీ, గరిడేపల్లి మండల కన్వీనర్‌గా సుధీర్, కోకన్వీనర్‌గా సతీష్, నేరేడుచర్ల మండల కన్వీనర్‌గా భాస్కర్, పట్టణ కన్వీనర్‌గా సతీష్‌లను నియమించారు. కార్యక్రమంలో బీవీఎఫ్ సూర్యాపేట జిల్లా ఇన్‌చార్జ్ రాపోలు నవీన్‌కుమార్, నాయకులు పెద్దపంగ ఉపేందర్, సుబ్బుగౌడ్, జిలకర రామస్వామి, హుస్సేన్, రమేష్, వెంకటేశ్వర్లు, సతీష్‌రెడ్డి, కరుణాకర్ తదితరులున్నారు.



నియామక పత్రాలు అందజేస్తున్న బీవీఎఫ్ రాష్ట్ర కోకన్వీనర్ బాబునాయక్

ప్రతిఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలి



కోదాడరూరల్ : కంటి పరీక్ష చేయించుకుని కళ్లద్దాలు తీసుకుంటున్న ఎంపీపీ కవిత

కోదాడరూరల్ : 18 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతిఒక్కరూ కంటి పరీక్ష చేయించుకోవాలని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని భీక్యాతండాలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె కంటి పరీక్ష చేయించుకోగా 1.5 సైట్ ఉన్నట్లు వైద్యులు గుర్తించి కళ్లద్దాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బాణోతు అంబేద్కర్, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, ఎంపీడీఓ శ్రీవిజయ, ఎంపీఓ తుమ్మల నాగేశ్వరారవు తదితరులు ఉన్నారు.

'కంటి వెలుగు' శిబిరం పరిశీలన

హుజూర్‌నగర్ : పట్టణంలోని 5వ, 15వ వార్డులలో కంటి వెలుగు శిబిరాలను కంటి వెలుగు ప్రత్యేక పరిశీలకుడు డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి రోజు కనీసం 140 మందికి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. క్వాలిటీ ఆఫీసర్ నాగమణి, వైద్యురాలు చిత్తలూరు సృజన, ఆరోగ్య విస్తరణ అధికారి ప్రభాకర్, రామకృష్ణ, ఆరోగ్య ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

నడిగూడెం : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. బుధవారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో రెండవ విడత కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు బానాల కవిత, తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, త్రిపురవరం ప్రాథమిక కేంద్రం వైద్యాధికారి డాక్టర్.లక్ష్మీప్రసన్న, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి, ఉపసర్పంచ్ ఎస్‌కే.నసీమా, బొల్లం శ్రీను, చంద్రయ్య, ధనయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

నడిగూడెం : ప్రజా పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం అవుతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ములకలపల్లి రాములు అన్నారు. బుధవారం మండలంలోని తెల్లబల్లిలో ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న కూలీ, భూమి, ఇళ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్‌లు సాధించాలంటే పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు సోంపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యుడు ఆరె రామకృష్ణారెడ్డి, వీరబోయిన సైదులు, సయ్యద్ హుస్సేన్, నాయకులు కిన్నెర వెంకన్న, నెమ్మాది సురేష్, మేడి చిట్టెమ్మ, ప్రమీల, యాదగిరి, రాణి, మేరీ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



నడిగూడెం : స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల అవతారమెత్తి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. మంత్రులుగా, వివిధ శాఖల అధికారులుగా మారి విధులు నిర్వర్తించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లతీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో..

నడిగూడెం : నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీసాయి పబ్లిక్ స్కూల్‌లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు ప్రజాప్రతినిధులు, అధికారుల వేషధారణలో అలరించారు. కొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. స్కూల్ కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపాల్ బుస్సా సులోచన, ఉపాధ్యాయులు వీరయ్య, హర్ష, మల్లిక, లక్ష్మి, రమ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్ : జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు

దొడ్డు యూరియా సరఫరా చేయాలి

మునగాల : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా దొడ్డు యూరియా సరఫరా చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. బుధవారం మండలంలోని కొక్కిరేణిలో నిర్వహించిన రైతు సంఘం గ్రామ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు వ్యాపారస్తుల దగ్గర దొడ్డు యూరియా దొరుకుతున్నా పీహెచ్‌సీలలో మాత్రం సన్న యూరియా ఇవ్వడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పోటు పుల్లయ్య, రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, నాగలింగం, ఎం.సైదులు, దాసరి సైదులు, ఎం.నాగరాజు పాల్గొన్నారు.

మోతెలో 'ఆర్టీసీ' కళాజాత

మోతె : మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్సు ప్రయాణ ప్రాంగణంలో బుధవారం ఆర్టీసీ కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటపాటలతో అవగాహన కల్పించారు. దివ్యాంగులు, విలేకరులు, డయాలసిస్ రోగులకు ఎలాంటి అడ్వాన్స్ చెల్లించకుండానే బస్సులు అద్దెకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ రాఘవులు, కోఆర్డినేటర్ సంపత్, వేల్పుల కమల్, గోపన్న, శ్రీను, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలి

మునగాల : జిల్లా కేంద్రంలో రైతు సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రైతుల ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్రి శ్రీరాములు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రైతాంగం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు చందా చంద్రయ్య, కార్యదర్శి దేశిరెడ్డి స్టాలిన్‌రెడ్డి, మండవ వెంకటాద్రి, ధర్మయ్య, జాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న పాలకులు

గరిడేపల్లి : వ్యవసాయ రంగాన్ని పాలక ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని సీపీఎం మండల కార్యదర్శి యాకుబ్ అన్నారు. బుధవారం మండలంలోని కీతవారిగూడెంలో సీపీఎం సీనియర్ నేత జుట్టుకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన మండల సీపీఎం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో నూటికి 70 శాతానికి పైగా ఉన్న వ్యవసాయ కార్మికులు, పేద రైతులు పుట్టెడు కష్టాలతో పనిచేస్తూ సమాజానికి భోజనం పెట్టుతున్నా వీరికి ఉండేందుకు ఇళ్లు కూడా లేకుండా పోయిందన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు రామస్వామి, సైదయ్య, భిక్షం, మట్టయ్య, మహబూబ్‌అలీ, మాజీ ఎంపీటీసీ సుశీల, సోమయ్య, హుస్సేన్, వెంకటేశ్వర్లు, మట్టయ్య, శ్రీనివాస్, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మోతె : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు ఒగ్గు సైదులు కోరారు. బుధవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కంకణాల అంజయ్య, కట్ల రమేష్, శ్రీను పాల్గొన్నారు.

లింగమంతుల ఆలయ అభివృద్ధికి కృషిచేస్తా

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడ : పట్టణంలోని అనంతగిరి రోడ్డులో బోడిగుట్టపై నిర్మాణంలో ఉన్న లింగమంతుల ఆలయ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆలయం వద్ద కోటి 8 లక్షల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఫిబ్రవరి 1వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ ఉంటుందని, ఆలోపు పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ కిశోర్‌కుమార్, కమిషనర్ మహేశ్వరరెడ్డి, నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు ఈదుల కృష్ణయ్యయాదవ్, కార్యదర్శి కట్టెబోయిన శ్రీనివాస్, గుండెల సూర్యానారాయణ, పి. శ్రీనివాస్‌యాదవ్, మాదాల ఉపేందర్, రాములు యాదవ్, వెంపటి పద్మ, కల్లూరి పద్మజ, మదార్, యాదగిరి, శ్రావణ్, లంకెల నిరంజన్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు మల్లయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మూడేళ్లలో 13 వేల మందికి సీఎంఆర్‌ఎఫ్

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌లో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : నియోజకర్గ వ్యాప్తంగా మూడేళ్లలో 13 వేల మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే సైదిరెడ్డి తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 194 మందికి ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1.01 కోట్ల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో గతంలోని ఎమ్మెల్యే 40 మందికి కూడా చెక్కులు ఇవ్వలేదని ఇప్పుడు రాష్ట్రంలోనే మన నియోకవర్గంలో ఎక్కువ చెక్కులు ఇచ్చామని చెప్పారు. కార్యక్రమంలో వివిధ మండలాల బీఆర్ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ముడెం గోపిరెడ్డి, రంగాచారి, కె.వెంకటరెడ్డి, పెండెం శ్రీనివాస్, బసవయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ క్యాంపు కార్యాలయంలో నేరేడుచర్ల మున్సిపాలిటీకి చెందిన లబ్ధిదారులు పి.సునీత, తాళ్లూరి రమేష్‌నాయుడు, జయమ్మలకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బుధవారం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, నాయకులు సైదులు, మార్కెండేయ తదితరులున్నారు.

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

హుజూర్‌నగర్ : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని ఎమ్మెల్యే సైదిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని వర్తక సంఘం భవనంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కంటి వెలుగు జిల్లా ఇన్‌చార్జ్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, క్యాంపు ఇన్‌చార్జ్ రామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్ మంగమ్మ, నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, నరసింహ, సైదులు, రాంబాబు, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

హుజూర్‌నగర్ : పట్టణంలోని పలు కుటుంబాలను ఎమ్మెల్యే సైదిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన నిమిశకవి రామకృష్ణ కుటుంబాన్ని పరామర్శించి రూ.2లక్షల పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన అమరబోయిన కామయ్య, కస్తాల సుకన్య కుటుంబాలను పరామర్శించి, చెరో రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

'మన ఊరు– మనబడి' పనుల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని అంత్యాతండాలోని మోడల్ స్కూల్, ఎంపీపీఎస్, భీల్యానాయక్‌తండాలోని జెడ్పీహెచ్‌ఎస్‌ను బుధవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి సందర్శించారు. మన ఊరు–మనబడి పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి సమస్యలు అడిగి తెలుకుని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జెడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ ఎంపీపీ ఎం.కొండానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ వెంకటరెడ్డి, నవీన్‌నాయక్, కోటానాయక్, ప్రధానోపాధ్యాయుడు మస్తాన్, రాజేష్, విద్యార్థులు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

మేళ్లచెరువు : విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్‌ఓ కోటాచలం హెచ్చరించారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. మంగళవారం ఎమ్మెల్యే సైదిరెడ్డి స్థానిక పీహెచ్‌సీలో గదుల అపరిశుభ్రత, డాక్టర్ విధులకు సక్రమంగా రావడంలేదని చేసిన కంప్లైంట్‌పై ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆస్పత్రి పరిసరాలను శుభ్రపరిచే పనిని పర్యవేక్షించారు. అనంతరం చింతలపాలెం మండలంలోని కిష్టాపురంలో జ్వరాలు వస్తుండడంతో అక్కడ నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌ఓ నిరంజన్, డాక్టర్ సాహితి, భాస్కరరాజు, అంజయ్య గౌడ్, డాక్టర్ ప్రేమ్‌సింగ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ యాతాకుల జ్యోతి కోరారు. బుధవారం మండలంలోని తెల్లబల్లిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు 45 మంది రైతులకు చెందిన 118 ఆవులు, గేదెలకు చికిత్సలు నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్.బి.అఖిల, డాక్టర్.బి.హరిత, డాక్టర్.యం.రవికుమార్, పశువైద్య సిబ్బంది నర్సింహరావు, కరుణాకర్‌రెడ్డి, రాహుల్, వెంకటరమణ, మహేష్, రామకృష్ణ, నరేష్ పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామానికి చెందిన సామిలేటి మణి భర్త రామనర్సయ్యకు రూ.40500, ప్రమీల భర్త రాములుకు రూ.23 వేలు విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డిలు బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏల్లూరి సత్యనారాయణరెడ్డి, దస్తగిరి, యల్లయ్య, అనంత్‌రెడ్డి, వెంకటనారాయణ, కృష్ణ, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, దాసరి లక్ష్మయ్య, హుస్సేన్, వీరారెడ్డి తదితరులున్నారు.

నేటి నుంచి చిన్న చెరువు గట్టు జాతర



జడల రామలింగేశ్వరస్వామి

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల చిన్న చెరువు రిజర్వాయర్ గేట్ల వద్ద వెలిసిన స్వయంభు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి జాతరను ఈనెల 26వ తేదీ నుంచి 28 వరకు నిర్వహించనున్నట్లు బుధవారం నిర్వాహకులు తెలిపారు. 26న ఉదయం 9 గంటలకు తోరణాలంకరణ, యాగశాల నిర్మాణం, 27న శ్రీలక్ష్మి రుద్ర గణపతి హోమం, సాయంత్రం స్వామివారి సన్నిధికి ప్రభల ఊరేగింపు, 28న స్వయంభు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి వారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి మహా అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి, తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు. భక్తుల సౌకర్యార్థం పొనుగోడు గ్రామం నుంచి జాతరకు ట్రాక్టర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నడిగూడెం : మండలంలోని చెన్నకేశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ బి.గోపి పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీఐ, పీఎంఏపీవై, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ పుల్లమ్మ, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు, కలకొండ పిచ్చయ్య, శీలం వీరయ్య, మేకల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అంతమ్మ మృతి బాధాకరం

మునగాల : మండలంలోని నేలమర్రి గ్రామానికి చెందిన రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నలబోలు కోటిరెడ్డి తల్లి నలబోలు అంతమ్మ మృతి బాధాకరమని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ కన్మతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతమ్మ చిత్రపటానికి నివాళులర్పించి, కోటిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. చిలుకూరు జెడ్పీటీసీ బొలిశెట్టి నాగేంద్రబాబు, కన్మతరెడ్డి వెంకట్రామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రాయి రవి, శ్రీనివాసరెడ్డి, సంజీవరెడ్డి, లక్ష్మయ్య, ప్రవీణ్, వెంకట్రాంరెడ్డి, ఉప్పుల మట్టారెడ్డి పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

గరిడేపల్లి : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి అన్నారు. మండలంలోని కల్మలచెరువుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొమ్ము రత్నం ఇటీవల మృతి చెందారు. కాగా ఆయన పెద్ద కర్మకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థికసాయం, బియ్యం అందజేశారు. మాజీ జెడ్పీటీసీ బచ్చలకూరి మట్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు మీసాల యోహాన్, రమణ, నగేష్, కృష్ణప్రసాద్, నవీన్, మంగయ్య, సైదులు తదితరులున్నారు.

నేడు విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం

చిలుకూరు : మండలంలోని చెన్నారిగూడెం గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ, కామేశ్వరమ్మ, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవాన్ని గురువారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.